సంపుటి: 1 | సంచిక: 270 | పేజీలు: 6 | వెల: 2/- https://yaadharthavaadhi.in శనివారం, 29 ఏప్రిల్ 2023
Circulated in: Hyderabad, Siddipet, Sircilla, Khammam, Karimnagar, Nizamabad, Jangaon, Warangal, Mahaboobnagar, Kurnool, Vijayawada, Rajahmundry, Vizag

# రాహుల్ గాంధీకి బెదిరింపు లేఖ



భోపాల్ ఏప్రిల్ 28 (యదార్థవాది) కాంగ్రెస్ అధినేత రాహుల్ గాంధీకి బెదిరింపు లేఖ రాసిన వ్యక్తిని పోలీసులు ఎట్టకేలకు అరెస్ట్ చేశారు. మధ్యప్రదేశ్‌లో భారత్ జోడో యాత్ర అడుగు పెట్టగానే బాంబులు వేస్తామని బెదిరిస్తూ లేఖ పంపిన దయాసింగ్ (60)

మిగతా 2లో..



# కాలేజీల్లో ఇంటెలిజెన్స్ వ్యవస్థ

- మాదకద్రవ్యాల నివారణే లక్ష్యం
- ప్రతి కాలేజీలో ఎస్ఈబీ టోల్‌ఫ్రీ నంబర్‌ను డిస్‌ప్లే
- ఆంధ్రప్రదేశ్ ముఖ్యమంత్రి జగన్

**అమరావతి ఏప్రిల్28 (యదార్థవాది)** మాదక ద్రవ్యాల నివారణె ధ్యేయంగా పోలీసు అధికారులు దృష్టి పెట్టాలని ఆంధ్రప్రదేశ్ ముఖ్యమంత్రి వైఎస్ జగన్మోహన్‌రెడ్డి ఆదేశాలు జారీ చేశారు. ప్రతి కాలేజీలో ఎస్ఈబీ టోల్‌ఫ్రీ నంబర్‌ను డిస్‌ప్లే చేయాలని సూచించారు. వీటికి సంబంధించి పెద్ద పెద్ద హోర్డింగ్స్ పెట్టాలన్నారు. జిల్లాల పోలీసు కార్యాలయాల్లో ప్రత్యేక డివిజన్‌ను ఏర్పాటు చేయాలని స్పష్టం చేశారు. కాలేజీల్లో ఇంటెలిజెన్స్ వ్యవస్థలను ఏర్పాటు చేసి, వారి నుంచి నిరంతరం సమాచారం తీసుకోవాలన్నారు. మాదకద్రవ్యాల తయారీ, రవాణా, పంపిణీ చేస్తున్న వారి పై కఠిన చర్యలు తీసుకోవాలని ఆదేశాలు జారీ చేశారు. గ్రామ సచివాలయాల్లో మహిళా పోలీసులకు అవగాహన కల్పించాలని పేర్కొన్నారు .15 వేల మందికి పైగా మహిళా పోలీసులు ఉన్నారు. వారు సమర్థవంతంగా పని చేసేలా, వారి నుంచి మంచి సేవలు పొందేలా చూడాలని ఆదేశించారు.

## ముఖ్యమంత్రి సభా వేదికకు నిప్పు

### మణిపూర్‌లో హై అలర్ట్ ప్రకటించిన ప్రభుత్వం



**ఇంఫాల్ ఏప్రిల్ 28 (యదార్థవాది)** మణిపూర్‌లో ప్రభుత్వం హై అలర్ట్ ప్రకటించింది. సెక్షన్ 144 సెక్షన్ ను విధించడంతో పాటు ఇంటర్నెట్ సేవలను నిలిపి వేసింది. ఏప్రిల్ 28న చురాచాంద్ పుర్ లో సీఎం బీరెన్ సింగ్ పర్యటించాల్సి ఉండగా ఆయన సభకు నిప్పు పెట్టడం కలకలం సృష్టిస్తోంది. అనూహ్యంగా

మిగతా 2లో..



# జగన్ ఓ రాక్షసుడు



- అంబేడ్కర్ పేరు తీసేసి జగన్ పేరు పెట్టుకున్నారు
- తల్లి,చెల్లిని రోడ్డున పడేశాడు
- జగన్‌వి నవరత్నాలు కావు..నవమోసాలు
- టీడీపీ అధినేత చంద్రబాబు నాయుడు

**అమరావతి, ఏప్రిల్28 (యదార్థవాది)** ముఖ్యమంత్రి వైఎస్ జగన్ మోహన్ రెడ్డిపై టీడీపీ అధినేత చంద్రబాబు నాయుడు తీవ్రస్థాయిలో విరుచుకుపడ్డారు. యుగానికో రాక్షసుడు పుడతాడంటూ జగన్ గురించి చంద్రబాబు వ్యాఖ్యలు చేశారు. శుక్రవారం మంగళగిరిలోని పార్టీ కేంద్ర కార్యాలయంలో దళిత వర్గాలతో నిర్వహించిన ఆత్మీయ సమ్మేళనంలో ఆయన మాట్లాడారు. యుగానికో రాక్షసుడు పుడతాడని.. జగన్ అలాగే పుట్టారని అన్నారు. ''తల్లి అంటే ప్రేమ లేదు.. చెల్లి అంటే ప్రేమ లేదు.. ఓ బాబాయిని చంపించాడు.. మరో బాబాయిని జైలుకు పంపాడు. ఏమన్నా అంటే బటన్ నొక్కానంటున్నారు. ప్రత్యేకంగా ఎస్సీల కోసం ఒక్క బటన్ అయినా నొక్కారా..?. జగన్ ఇక్కడితో ఆగడు.. తన ఇంట్లోనే ఏదోకటి చేసుకుని.. మన మీదే ఆ నెపం నెట్టే ప్రయత్నం చేస్తారు'' అని మండిపడ్డారు. జగన్ దళిత ద్రోహి అని ఎస్టాబ్లిష్ చేసే బాధ్యత టీడీపీ ఎస్సీ నేతలదే అని తెలిపారు. జగన్ ఏదో నవరత్నాలు అమలు చేస్తారట..జగన్‌వి నవరత్నాలు కావు..నవమోసాలు అంటూ ఆయన విరుచుకుపడ్డారు. ''గడప గడపకు వెళ్లాలన్నాడు.. స్టిక్కర్ వేయమంటున్నాడు. జగన్ ఫొటో ఉండాల్సింది ఇంటి తలుపుల మీద

మిగతా 2లో..

# ఇక ఆ నేతలకు జైలే..

## విద్వేషపూరిత వ్యాఖ్యలు లౌకిక వ్యవస్థకు ముప్పు: సుప్రీం కోర్టు



### ఫిర్యాదు లేకున్నా కేసులు నమోదు చేయాలి

కేసుల నమోదులో ఆలస్యం చేస్తే కోర్టు ధిక్కారంగా పరిగణిస్తామని హెచ్చరిక

అన్ని రాష్ట్రాలు, కేంద్ర పాలిత ప్రాంతాలకు వర్తింపు

ప్రతి జిల్లాకు ఓ నోడల్ అధికారి ఉండాలి.. ప్రభుత్వాలకు సుప్రీం సూచన

న్యూఢిల్లీ ఏప్రిల్ 28(యదార్థవాది) విద్వేషపూరిత ప్రసంగాలపై తక్షణమే స్వయంగా కేసులు నమోదు చేయాలని అన్ని రాష్ట్రాలు, కేంద్ర పాలిత ప్రాంతాలకు సుప్రీంకోర్టు ఆదేశాలు జారీ చేసింది. కేసుల నమోదులో ఆలస్యం చేస్తే కోర్టు ధిక్కారంగా పరిగణిస్తామని హెచ్చరించింది. ఎవరైనా విద్వేష పూరితంగా ప్రసంగించినపుడు వారిపై ఇతరులు స్పందించి, ఫిర్యాదు చేయక పోయినప్పటికీ పోలీసులు స్వయంగా కేసు నమోదు చేయాలని స్పష్టం చేసింది. 2022లో ఢిల్లీ, ఉత్తరప్రదేశ్, ఉత్తరాఖండ్ రాష్ట్రాల పోలీసులకు ఈ అంశంపై ఇచ్చిన ఆదేశాలను శుక్రవారం దేశవ్యాప్తంగా అన్ని రాష్ట్రాలు, కేంద్ర పాలిత ప్రాంతాలకు వర్తింపజేస్తున్నట్టు పేర్కొంది. విద్వేష పూరిత ప్రసంగాలు చేసేవారిపై కఠిన చర్యలు తీసుకోవాలని కోరుతూ దాఖలైన పిటిషన్లపై సుప్రీంకోర్టు విచారణ జరుపుతోంది. దేశంలోని లౌకికవాద వ్యవస్థను ప్రభావితం చేసే సత్తా విద్వేషపూరిత ప్రసంగాలకు ఉందని, ఇది చాలా తీవ్రమైన నేరమని తెలిపింది. విద్వేషపూరిత ప్రసంగం చేసినవారిపై చర్యలు తీసుకోవడంలో మహారాష్ట్ర ప్రభుత్వం విఫలమైనట్లు ఆరోపిస్తూ

మిగతా 2లో..



## ఒకేరోజు మూడు పరీక్షలా!

- ప్రభుత్వం మొండిగా పోతే ఊర్లలో తిరగ నీయం
- విద్యార్థులు తీవ్రంగా నష్టపోతారు : ఆర్ఎస్

**హైదరాబాద్,ఏప్రిల్ 28 (యదార్థవాది)** తెలంగాణ ప్రభుత్వంపై బీఎస్పీ రాష్ట్ర అధ్యక్షుడు ఆర్ఎస్ ప్రవీణ్ కుమార్ తీవ్ర విమర్శలు చేశారు. టీఎస్ పీఎస్ సీ పరీక్షల నిర్వహణను తప్పుబట్టారు. ఒకే రోజు మూడు పరీక్షలు

మిగతా 2లో..

## సీబీఐ విధుల్లో జోక్యం చేసుకోలేం

### వైఎస్ వివేకా కేసులో కీలక పరిణామం అవినాష్ రెడ్డికి ముందస్తు బెయిల్ నిరాకరణ




**హైదరాబాద్ ఏప్రిల్28 (యదార్థవాది)** వైఎస్ వివేకానందరెడ్డి హత్య కేసులో కడప ఎంపీ వైఎస్ అవినాష్ రెడ్డి ముందస్తు బెయిల్ పై తెలంగాణ హైకోర్టు కీలక వ్యాఖ్యలు చేసింది. ముందస్తు బెయిల్ పై ఇవాళ వాదనలు వినిపించినా తీర్పు ఇవ్వడం కుదరదని న్యాయస్థానం

మిగతా 2లో..

## వేదాల్లోనే మానవ జీవన విధానం



- వేదాలు విజ్ఞాన భాండాగారాలు
- వేద విద్యను అభ్యసిస్తున్న విద్యార్థులకు ప్రోత్సాహకాలు
- వేంకటేశ్వర వేద విశ్వవిద్యాలయం స్నాతకోత్సవం
- రాష్ట్ర గవర్నరు ఎస్.అబ్దుల్ నజీర్

**తిరుపతి,ఏప్రిల్28(యదార్థవాది)** వేదాలు విజ్ఞాన భాండాగారాలని, ఆధునిక మానవ సమాజం శాంతి సౌఖ్యాలతో జీవించడానికి వీటిలోని అంశాలు ఎంతగానో దోహదం చేస్తాయని రాష్ట్ర గవర్నరు, ఎస్ వీ వేద విశ్వవిద్యాలయం కులపతి ఎస్.అబ్దుల్ నజీర్ ఉద్ఘాటించారు. శ్రీ వేంకటేశ్వర వేద విశ్వవిద్యాలయం 7వ స్నాతకోత్సవం మహతి కళాక్షేత్రంలో శుక్రవారం ఘనంగా జరిగింది. ఈ సందర్భంగా గవర్నరు అబ్దుల్ నజీర్ మాట్లాడుతూ, భారతీయులకు పూర్వీకుల నుండి వారసత్వంగా వేదాలు అందాయని, ప్రపంచ వ్యాప్తంగా వీటిని వ్యాప్తి చేయాల్సిన అవసరం ఎంతైనా ఉందని అన్నారు. వేద పరిరక్షణ, ప్రచారానికి టీటీడీ విశేషంగా కృషి చేస్తోందని అభినందించారు. వేదాల్లో ఆధ్యాత్మిక జ్ఞానంతోపాటు సాంకేతిక పరిజ్ఞానం దాగి ఉందన్నారు. వేద విద్యలో ఉత్తీర్ణులైన విద్యార్థులు సమాజానికి దశ దిశ నిర్దేశర చేయాలన్నారు. వేలాది సంవత్సరాల క్రితమే గణిత, వైజ్ఞానిక, ఆర్థిక, సాంకేతిక, జ్యోతిష్య శాస్త్రాలను మన పూర్వీకులు వేదాల్లోని వైదిక అంశాలను మేళవించి ప్రపంచానికి తెలియజెప్పారన్నారు. భాస్కరుని గణిత శాస్త్రం,

మిగతా 2లో..



2లో..

## షిరిడి ఆలయం షట్ డౌన్!

- ఆలయానికి కేంద్ర బలగాలతో భద్రత
- తీవ్రంగా వ్యతిరేకిస్తున్న స్థానిక ప్రజలు
- కేంద్ర నిర్ణయంపై మే 1నుంచి నిరవధిక బంద్

ప్రసంగాలను సామాజిక మాధ్యమాల నుంచి తొలగించడం కోసం ప్రత్యేకంగా ఒ విధానాన్ని రూపొందించాలని పిటిషనర్లు కోరారు. విద్వేష పూరితంగా మాట్లాడినందుకు కేంద్ర మంత్రి అనురాగ్ ఠాకూర్, మరికొందరిపై కేసులు నమోదు చేయాలని పిటిషనర్లు కోరారు. అయితే జస్టిస్ జోసఫ్ స్పందిస్తూ, సెక్షన్ 156(3) ప్రకారం కేసు నమోదు చేయాలంటే అనుమతి అవసరమని మేజిస్ట్రేట్, హైకోర్టు చెప్పినట్లు గుర్తు చేశారు. న్యాయమూర్తులు రాజకీయాలకు అతీతంగా వ్యవహరిస్తారన్నారు. వారికి ఫలానా పార్టీతో సంబంధం ఉండదన్నారు. వారి దృష్టిలో ఉండేది కేవలం భారత దేశ రాజ్యాంగమేనని తెలిపారు. విద్వేష ప్రసంగాలపై దేశంలోని వేర్వేరు ప్రాంతాల నుంచి వస్తున్న ఫిర్యాదులను విశాల ప్రజా హితం దృష్ట్యా, చట్టబద్ధ పాలన అమలయ్యేలా చేయడం కోసం విచారణకు చేపడుతున్నట్లు తెలిపారు. తదుపరి విచారణ మే 12న జరుగుతుంది.

## ఒకేరోజు మూడు పరీక్షలా!

మొదటిపేజీ తరువాయి..

నిర్వహించడంపై ఆయన ఆగ్రహం వ్యక్తం చేశారు. ఒక అభ్యర్థి ఒకే రోజు మూడు నాలుగు పరీక్షలు ఎట్ల రాస్తాడని ప్రశ్నించారు. ఏప్రిల్ 30న విద్యుత్ సంస్థలో లైన్ మెన్ పరీక్ష ఉంది. ఇది కాకుండా మరో రెండు పరీక్షలు అదే రోజున జరుగుతున్నాయి. మూడు పరీక్షలు రాయాలనుకున్న అభ్యర్థి ఒకేసారి ఎలా రాస్తారని ప్రశ్నించారు.అభ్యర్థులు నష్టపోతారని, పరీక్షల తేదీలను మార్చాలని డిమాండ్ చేశారు. అభ్యర్థులను దృష్టిలో ఉంచుకుని ఒకే రోజు ఒకే పరీక్ష పెట్టాలని కోరారు. మిగతా పరీక్షలను వేరే తేదీల్లో నిర్వహించాలని కోరారు. పరీక్షల తేదీలను మార్చకుండా ప్రభుత్వం మొండిగా వెళ్తే బీఆర్ఎస్ పార్టీ నేతలను తెలంగాణ ఊర్లలో తిరగనియ్య బోమని ప్రవీణ్ కుమార్ వార్నింగ్ హెచ్చరించారు. పార్టీని బరాబర్ బొందపెడ్తామని అన్నారు.

## పాదయాత్ర చేస్తా.. అనుమతివ్వండి

మొదటిపేజీ తరువాయి..

ప్రెసిడెంట్, ఎమ్మెల్యే తూర్పు జగ్గారెడ్డి చేరారు. పాదయాత్రకు సంబంధించి తెలంగాణ కాంగ్రెస్ రాష్ట్ర వ్యవహారాల ఇన్‌ఛార్జ్ మాణికరావు థాక్రేకు లేఖ రాశారు. వర్కింగ్ ప్రెసిడెంట్ హోదాలో రాష్ట్రంలో పాదయాత్ర చేయడానికి అనుమతి ఇవ్వాలని జగ్గారెడ్డి కోరారు. యువనేత రాహుల్ గాంధీ చేపట్టిన 'భారత్ జోడో యాత్ర'కు కొనసాగింపుగా రాష్ట్రంలో 'హాత్ సే హాత్ జోడో' పాదయాత్ర చేయడానికి తనకు అనుమతి ఇవ్వాలని లేఖలో పేర్కొన్నారు. ఇందులో భాగంగా రాష్ట్రంలోని 47 నియోజకవర్గల్లో పాదయాత్ర చేయడానికి అనుమతి ఇవ్వాలన్నారు. ఉమ్మడి మెదక్ జిల్లాలో 10 నియోజకవర్గాలు, హైదరాబాద్ జిల్లాలోని 15 నియోజకవర్గాలు, ఉమ్మడి రంగారెడ్డిలోని 8 నియోజకవర్గాలు, ఉమ్మడి మహబూబ్ నగర్ జిల్లాలోని 15 నియోజకవర్గాల్లో పాదయాత్ర చేయడానికి అనుమతి ఇవ్వాలని లేఖలో జగ్గారెడ్డి పేర్కొన్నారు.

## ముఖ్యమంత్రి సభా వేదికకు నిప్పు

మొదటిపేజీ తరువాయి

ఆయన పాల్గొనే సభను, సభావేదికకు గురువారం సాయంత్రం నిరసన కారులు నిప్పు పెట్టారు. దీంతో అప్రమత్తమైని ప్రభుత్వం ఎలాంటి అవాంఛనీయ ఘటనలు జరగకుండా చురచంద్ పూర్ జిల్లాలో 144 సెక్షన్‌తో పాటు ఇంటర్నెట్ సేవలను నిలిపి వేసింది. మణిపూర్‌లో బీజేపీ ప్రభుత్వం చిత్తడి నేలలతో పాటు రిజర్వ్, రక్షిత ప్రాంతాలను సర్వే చేయడం ప్రారంభించింది. దీనిని అక్కడి ఆదివాసీ గిరిజనులు వ్యతిరేకిస్తూ కొన్ని రోజులుగా ఆందోళనలు చేస్తున్నారు. ఈ ఆందోళనలను ప్రభుత్వం అణగదొక్కుతోంది. ప్రభుత్వం ప్రార్థనా స్థలాలను కూల్చేస్తోందని గిరిజన నాయకులు ఆరోపించారు. సీఎం తీరుపై ఆగ్రహంగా ఉన్నా గిరిజనలు సమయం కోసం వేచి చూశారు. ఈ క్రమంలోనే సీఎం బీరెన్ సింగ్ చురాచాంద్ పూర్ జిల్లాలో కొత్తగా నిర్మించిన జిమ్ క్రీడా వసతిని ప్రారంభించాల్సి ఉంది. ఇందు కోసం అధికారులు అన్ని ఏర్పాట్లు చేశారు. సీఎంపై ఆగ్రహంగా ఉన్న గిరిజనలు ఇదే అదునుగా కొత్త గ్రౌండ్ లోని కుర్చీలను, ఇతర వస్తువులను ద్వంసం చేశారు. దీంతో సీఎం సభా వేదిక కూడా దగ్ధమైంది.

## రాహుల్‌కు బెదిరింపు లేఖ

మొదటిపేజీ తరువాయి..

అనే వ్యక్తిని జాతీయ భద్రతాచట్టం కింద అరెస్ట్ చేసి జైలుకు తరలించారు. త ఏడాది భారత్ జోడో యాత్ర మధ్యప్రదేశ్ లోకి ప్రవేశించడానికి ముందు కాంగ్రెస్ అధినేత రాహుల్ గాంధీని హత్య చేస్తామంటూ గుర్తు తెలియని వ్యక్తులు బెదిరింపు లేఖ రాశారు. గతేడాది నవంబర్‌లో ఇండోర్‌లోని ఓ స్వీట్ షాప్ బయట ఈ లేఖను పోలీసులు స్వాధీనం చేసుకున్నారు. అదేరోజు గుర్తు తెలియని ఐపీసీ సెక్షన్ 507 కింద కేసు నమోదు చేసి పోలీసులు దర్యాప్తు చేపట్టారు. ఈ కేసులో 60 ఏళ్ల దయాసింగ్‌ను నిందితుడిగా గుర్తించిన పోలీసులు గురువారం అరెస్టు చేశారు. రైలులో పారిపోబోతు న్నాడన్న సమాచారం అందుకున్న పోలీసులు దయాసింగ్ ను పట్టుకున్నారు. దయాసింగ్‌ను జాతీయ భద్రతా చట్టం కింద కేసు నమోదు చేశారు. నిందితుడు రాహుల్ గాంధీకి ఎందుకు లేఖ పంపాడనేది ఇంకా స్పష్టంగా తెలియరాలేదని, విచారణ జరుగుతోందని డిప్యూటీ కమిషనర్ ఆఫ్ పోలీస్ (క్రైమ్‌బ్రాంచ్) నిమిష్ అగర్వాల్ తెలిపారు.


యదార్థవాది NEWS తెలుగు దినపత్రిక

తెలుగు దినపత్రికలో పనిచేయుటకు

విలేకరులు కావలెను

తెలంగాణ - ఆంధ్రప్రదేశ్

తెలుగు రాష్ట్రాల్లో జిల్లాల వారిగా

స్టాఫ్ రిపోర్టర్లు, జిల్లా స్టాఫ్ ఫొటోగ్రాఫర్లు,

జిల్లా క్రైమ్ రిపోర్టర్లు,

నియోజకవర్గం ఆర్‌సీ ఇంఛార్జీలు

మరియు మండల రిపోర్టర్లు కావలెను.

సీనియర్ రిపోర్టర్లకు

ప్రాధాన్యత ఇవ్వబడును

సంప్రదించగలరు:

9010787408 / 6302546622


# వేదాల్లోనే... మానవ జీవన విధానం

మొదటిపేజీ తరువాయి..

ధన్వంతరి వైద్య శాస్త్రం, విరాట సంహీత, భరద్వాజ విమాన శాస్త్రం, కౌటిల్యుని అర్ధ శాస్త్రాలు వీటికి నిదర్శనంగా నిలుస్తున్నాయన్నారు . అంతటి గొప్ప. సంస్కృతి , సాంప్రదాలను వేద విద్య అందించిందని తెలియజేశారు. ప్రాచీన తాళపత్ర గ్రంథాలను డిజిటైజ్ చేయడం ద్వారా మన విజ్ఞాన సంపదను భావి తరాలకు అందించడానికి టీటీడీ కృషి చేస్తోందన్నారు. ఇందులో భాగంగా దాదాపు మూడు వేల తాళ పత్రాలను డిజిటైజ్ చెయడం గొప్పవిషయమని గవర్నర్ అభినందించారు.ప్రపంచానికి భారతదేశం విజ్ఞాన దిక్సుచిగా నిలవడానికి మన సనాతనమైన వేద విద్యే కారణమన్నారు. వేదాలు, ఇతిహాసాలు, కళలు మానవ జీవన నైపుణ్యాలకు సంబంధించినవేనని ఆయన తెలిపారు. వైదిక సంప్రదాయాన్ని సజీవ సంప్రదాయమంటారని వేదాలలో దాగి ఉన్న జ్ఞాన సంపదను వెలికి తీసేందుకు శ్రీ వేంకటేశ్వర వేద విశ్వవిద్యాలయం మరింత కృషి చేయాలని సూచించారు. భాష జ్ఞానాన్ని ఒక తరం నుండి మరొక తరానికి అందించే అపారమైన సాధనమని చెప్పారు. సంస్కృతం భారతీయ భాషలన్నింటికీ తల్లి లాంటిదని ఆయన చెప్పారు. ప్రపంచం లోని ఇతర భాషలపై కూడా సంస్కృత భాషా ప్రభావం ఉన్నట్లు గుర్తించారన్నారు. భారతీయ సంప్రదాయం, ఆధునిక శాస్త్ర సాంకేతికత మధ్య సమన్వయం పెంపొందించుకోగలిగితే దేశం మరింత అభివృద్ధి చెం దుతుందని తెలిపారు. ఈ లక్ష్యంతోనే భారత మానవ వనరుల శాఖ భారతీయ విజ్ఞాన విధానాలు, భారతీయ భాష సమితి అనే శాఖలను అభివృద్ధి చేసిందన్నారు. జ్ఞానం సరిహద్దులను విస్తరించడానికి ఎడతెగని ప్రయత్నాలు జరుగుతున్నాయని ఈ ప్రయత్నాల్లో పరిశోధనలు ముఖ్యమైన భాగంగా ఉన్నాయన్నారు. ప్రకృతితో జీవించడాన్ని ప్రాచీన శాస్త్రాలు మనకు నేర్పాయని, వ్యవసాయంలో రసాయనాలు క్రిమిసంహారక మందుల వాడకం వల్ల మానవాళికి అపారమైన నష్టం కలుగుతోందన్నారు. ప్రాచీన గ్రంథాలలో చెప్పిన విధంగా ప్రకృతి వ్యవసాయం ప్రాముఖ్యతను నేటి తరానికి తెలియజేసి, రైతులను ఆ దిశగా నడిపించాల్సిన బాధ్యత అందరిపై ఉందని ఆయన అన్నారు. పురుగుమందులు వాడకుండా ప్రజల ఆహార అవసరాలను తీర్చే సాగును ప్రాచీన గ్రంథాలు మనకు అందించాయన్నారు. మనదేశంలో ఇప్పటికీ కొన్ని గ్రామాలు సంస్కృతంలోనే మాట్లాడుతున్నాయన్నారు. ఆ గ్రామాల ప్రజలు ఇప్పటికీ సంస్కృతంలోనే విద్యాబోధన చేయించడంతోపాటు, అదే భాషలో మాట్లాడుకోవడం జరుగుతోందన్నారు.ఎస్వీ వేద వర్సిటీ వైస్ చాన్సలర్ ఆచార్య రాణి సదాశివ మూర్తి మాట్లాడుతూ, వేద విద్య వ్యాప్తికి చేస్తున్న కృషిని, వర్సిటీ ప్రగతిని తెలియజేశారు. వేద విద్యను అభ్యసిస్తున్న విద్యార్థులకు రూ.ఒక లక్ష నుండి రూ.4 లక్షల వరకు ప్రోత్సాహకాలు అందిస్తున్నామని తెలిపారు. వేదాలకు ప్రాచుర్యం కల్పించేందుకు పుస్తకాలు ముద్రిస్తున్నామని, రాతప్రతులను పరిష్కరిస్తున్నామని, వేదాలు, ఉపనిషత్తులను రికార్డింగ్ చేస్తున్నామని వివరించారు. టీటీడీ ఈవో ఎవి ధర్మారెడ్డి మాట్లాడుతూ, వేద విద్య పూర్తి చేసిన విద్యార్థులు ధర్మ ప్రచారం, సత్య నిష్ఠ కు బ్రాండ్ అంబాసిడర్లుగా పని చేయాలని కోరారు. హైదరాబాద్ కు చెందిన వేద పండితుడు బ్రహ్మశ్రీ వి.సుబ్రహ్మణ్య శాస్త్రి సలక్షణ ఘనాపాఠి, చెన్నైకి చెందిన బ్రహ్మశ్రీ ఆర్.మణి ద్రావిడ శాస్త్రికి మహామహోపాధ్యాయ పురస్కారం గవర్నర్ చేతుల మీదుగా ప్రధానం చేశారు. అన్నవరంకు చెందిన బ్రహ్మశ్రీ కె.రామ సోమయాజి శాస్త్రి, మైసూరుకు చెందిన బ్రహ్మశ్రీ సి.వంశీ కృష్ణ ఘనాపాఠికి వాచస్పతి పురస్కారాలను గవర్నరు అందజేశారు. స్నాతకోత్సవంలో 390 మందికి బ్యాచిలర్స్ డిగ్రీ, 125 మందికి మాస్టర్ డిగ్రీ, 8 మందికి ఎంఫిల్, 16 మంది విద్యార్థులకు పిహెచ్‌డి పట్టాలు ప్రదానం చేశారు. జాతీయ స్థాయిలో క్రీడలు, సాంస్కృతిక అంశాలు, పరిశోధనా పత్రాలు పొంది ఉత్తమ ప్రదర్శన కనబరిచిన విద్యార్థులకు ప్రశంసాపత్రాలు అందజేశారు. అనంతరం గవర్నర్ అబ్దుల్ నజీర్ ను టీటీడీ ఈవో ఘనంగా సత్కరించారు. ఈ కార్యక్రమంలో టీటీడీ జేఈవో సదా భార్గవి, డిఈవో భాస్కర్ రెడ్డి, విశ్వవిద్యాలయం రిజిస్ట్రార్ ఆచార్య రాధే శ్యాం,విశ్వవిద్యాలయం ఈసి సభ్యులుఆచార్య హరే కృష్ణ శతపతి, డీన్ ఆచార్య ఫణి యాజులు, పిఆర్వో ఆచార్య బ్రహ్మాచార్యులు, అధ్యాపకులు, విద్యార్థులు, సిబ్బంది పాల్గొన్నారు.

## షిరిడి ఆలయం షట్ డౌన్!

మొదటిపేజీ తరువాయి..

షిరిడి,ఏప్రిల్28 (నిఘా న్యూస్) మహారాష్ట్రలోని ప్రఖ్యాత పర్యాటక ప్రదేశం షిర్డీ లో మే 1నుంచి నిరవధికంగా బంద్ చేయనున్నారు. సాయిబాబా ఆలయాన్ని సంరక్షించేందుకు సెంట్రల్ ఇండస్ట్రియల్ సెక్యూరిటీ ఫోర్స్ ని నియమించాలని ప్రభుత్వం నిర్ణయించినందుకు నిరసనగా ఆలయ నిర్వాహకులు ఈ నిర్ణయం తీసుకున్నారు. ఆలయ భద్రతా అవసరాలను నిర్వహించడానికి సెంట్రల్ ఇండస్ట్రియల్ సెక్యూరిటీ ఫోర్స్ అవసరం లేదని సాయిబాబా ఆలయ నిర్వాహకులు విశ్వసిస్తున్నారు. షిర్డీ పట్టణంలోని సాయిబాబా ఆలయం అత్యంత ముఖ్యమైన ఆలయం. ఈ చిన్న పట్టణం ఒక ప్రసిద్ధ పర్యాటక కేంద్రం, ప్రపంచ వ్యాప్తంగా అన్నీ మతాల వారు ఏటా మిలియన్ల మంది ప్రజలను ఆకర్షిస్తుంది. ప్రాథమిక ఆలయం అహ్మద్‌నగర్ మన్మాడ్ రహదారిపై ఉంది. దీనిని శ్రీ సాయిబాబా సంస్థాన్ ట్రస్ట్ నిర్వహిస్తుంది. 2018లో షిర్డీ విమానాశ్రయం భద్రతా వ్యవహారాలను సిఐఎస్ఎఫ్‌కి అప్పగించారు. ఇప్పుడు సాయిబాబా ఆలయాన్ని రక్షించడానికి ప్రభుత్వం కేంద్ర బలగాలను కేటాయించాలని యోచిస్తోంది. భద్రతను ఉమ్మడిగా వ్యతిరేకిస్తున్న వివిధ సంస్థలు. ఇక్కడ అన్ని మార్కెట్‌లు, రవాణాదారులు, వాణిజ్య, ఆతిథ్య పరిశ్రమల మూసివేతకు పిలుపునిచ్చాయి. పట్టణ ప్రజల సమ్మెతో శ్రీ సాయిబాబా సంస్థాన్ ట్రస్ట్ కి ఎలాంటి సంబంధం లేదని ఆలయ అధికారి ఒకరు తెలిపారు. కానీ సాయిబాబా ఆలయంలో కార్యకలాపాలన్నీ యథావిధిగా పనిచేస్తాయి. కేంద్ర బలగాలు ఎప్పుడు మోహరిస్తాయో తెలియదన్నారు. ప్రస్తుతం మహారాష్ట్ర పోలీసులు ఇక్కడ భద్రత కల్పిస్తున్నారని ఆలయ నిర్వాహకులు తెలిపారు. మెటల్ డిటెక్టర్లు, ఇతర భద్రతా ఏర్పాట్లు ఆలయ ప్రాంగణంలో ఉన్నాయని ట్రస్ట్ అధికారులు తెలిపారు. ప్రధాన సాయిబాబా ఆలయం 4.5 ఎకరాలలో విస్తరించి, కార్యకలాపాలు దాదాపు 350 ఎకరాలలో ఉన్నాయి. అయినప్పటికీ భద్రత పర్యవేక్షణ ఆలయ ప్రాంతాలకు మాత్రమే పరిమితం చేయబడుతుంది. షిర్డీ పట్టణంలో దాదాపు 25,000 మంది జనాభా ఉన్నారు. సాయిబాబా ఆలయాన్ని ప్రతిరోజూ 50 వేల మంది భక్తులు సందర్శిస్తారు. షిర్డీ వంటి మతపరమైన పుణ్యక్షేత్రం ప్రత్యేక భద్రతా సవాళ్లను నిర్వహించడానికి నైపుణ్యం లేని ప్రత్యేక దళం అవసరం లేదని పట్టణ ప్రజలు వాదించారు. ఈ షట్‌డౌన్ స్థానిక ఆర్థిక వ్యవస్థపై పెద్ద దెబ్బ పడుతుంది. ఇది దాని మనుగడ కోసం పూర్తిగా మతపరమైన పర్యాటకంపై ఆధారపడి ఉంటుంది. ఏదేమైనప్పటికీ, ఆలయ నిర్వాహకులు ప్రభుత్వ నిర్ణయంపై అభ్యంతరాలు వ్యక్తం చేస్తున్నారు. మతపరమైన పుణ్యక్షేత్రం కాబట్టి విలక్షణమైన భద్రతా పర్యవేక్షణకు కేంద్ర బలగాలు అవసరం లేదని ఆలయ నిర్వాహకులు అభిప్రాయం వ్యక్తం చేస్తున్నారు. శ్రీ సాయిబాబా సంస్థాన్ ట్రస్ట్ ఆలయ ప్రాంగణ నిర్వహణను పర్యవేక్షిస్తుంది, ఇందులో ఉచిత భోజనం, వసతి, ఇతర సౌకర్యాలు, స్వచ్ఛంద పాఠశాలలు , కళాశాలలను నిర్వహించడం వంటివి ఉంటాయి.

## సీబీఐ విధుల్లో జోక్యం చేసుకోలేం

మొదటిపేజీ తరువాయి..

స్పష్టం చేసింది. ఈ ఇప్పటికిప్పుడు వాదనలు వినాలంటూ కోర్టు మీద ఒత్తిడి చేయొద్దని కూడా హైకోర్టు తెలిపింది. 29నుంచి హైకోర్టుకు సెలవులు కావడంతో వెకేషన్ తర్వాతే తీర్పు ఇస్తామని ధర్మాసనం తెలిపింది. అయితే ఈ కేసులో అర్జెన్సీ ఉందని అటు వైఎస్ సునీతారెడ్డి, ఇటు వైఎస్ అవినాష్ తరఫు లాయర్లు కోర్టును కోరారు. బెయిల్ పిటిషన్‌పై తీర్పు అన్ని రోజులు రిజర్వ్‌లో పెట్టడం బాగుండదని అత్యవసరమైతే చీఫ్ కోర్టును అభ్యర్థించాలని హైకోర్టు సూచించింది. అంతేకాదు కేసును వెకేషన్ బెంచ్‌కు మార్చుకోవచ్చని హైకోర్టు ఇరు పక్షాలకు సూచించింది. సీజే ఎదుట మెన్షన్ చేసి అర్జెన్సీ ఉందని చెబితే, ఆయన నిర్ణయం తీసుకుంటారని హైకోర్టు తెలిపింది. సీబీఐ తన పని తాను చేసుకోవచ్చా అని దర్యాప్తు సంస్థ తరఫు న్యాయవాది న్యాయస్థానాన్ని అడిగారు. ఈ వ్యవహారంలో తాము కలుగ జేసుకోలేమని న్యాయస్థానం తేల్చిచెప్పింది. దీంతో హైకోర్టులో కీలక పరిణామం చోటు చేసుకున్నట్లయ్యింది. సుప్రీంకోర్టు డైరెక్షన్ స్పష్టంగా ఉన్నాయని తెలిపిన న్యాయస్థానం. సీబీఐ విచారణ చేసుకోవచ్చని చెప్పింది. ఈ పరిస్థితుల్లో ముందస్తు బెయిల్ ఇవ్వలేమని మరోసారి న్యాయస్థానం తెలిపింది. బెయిల్ పిటిషన్ తేలేవరకు ఎలాంటి చర్యలు తీసుకోకుండా ఆపాలని కోరిన పిటిషనర్ కోరగా, సుప్రీంకోర్టు ఉత్వర్వుల నేపథ్యంలో మేము కలుగజేసుకోలేమని హైకోర్టు తెలిపింది. అనంతరం ఇలా ఇరు వాదనలు విన్న తర్వాత విచారణ జూన్`05కు వాయిదా వేసింది. రెండు వారాలైన తదుపరి చర్యలు తీసుకోకుండా సీబీఐకి ఆదేశాలు ఇవ్వాలని అవినాష్ తరపు లాయర్లు కోర్టు కోరారు. తదుపరి చర్యలు సీబీఐ తీసుకోకుండా ఉత్తర్వులు ఇవ్వలేమని హైకోర్టు తేల్చి చెప్పేసింది. మరోవైపు.. సీబీఐ కోర్టుకు వివేకా హత్య కేసు నిందితులు హాజరయ్యారు. నలుగురు నిందితులను కోర్టులో పోలీసులు హాజరుపర్చారు. సీబీఐ కోర్టుకు ప్రధాన నిందితుడు ఎ1 ఎర్ర గంగిరెడ్డి, సునీల్ యాదవ్, ఉమాశంకర్‌రెడ్డి, శివశంకర్‌రెడ్డి కోర్టుకు హాజరజయ్యారు. దీనిపై తదుపరి విచారణ జూన్` 2కి వాయిదా వేసింది. మరోవైపు.. వివేకా హత్య కేసులో సీబీఐ దర్యాప్తు గడువు జూన్ 30 వరకే ఉండటంతో హైకోర్టు సూచన తర్వాత అధికారులు ఏం చేయబోతున్నారనే దానిపై కూడా ఆసక్తి నెలకొంది.

## కారణం అత్తింటి వేధింపులతోనే శ్వేత ఆత్మహత్య




విశాఖపట్నం ఏప్రిల్ 28(యదార్థవాది): ఏప్రిల్ 25వ తేదీ అర్ధరాత్రి విశాఖపట్నం లోని వైఎంసీఏ బీచ్ వద్ద ఆత్మహత్యకు పాల్పడ్డ వివాహిత గురువెల్లి శ్వేత (24) అత్తింటి వారి వేధింపుల కారణంగానే ఆత్మహత్య చేసుకుందని నగర పోలీసు కమిషనర్ సీఎం త్రివిక్రమ వర్మ తెలిపారు. శుక్రవారం పోలీస్ కమిషనర్ కార్యాలయంలో ఏర్పాటు చేసిన మీడియా సమావేశంలో ఆయన మాట్లాడుతూ ఆత్మహత్యకు దారి తీసిన కారణాలను వివరించారు. 2022 ఏప్రిల్ నెలలో ఆమెకు పెదగంట్యాడ కు చెందిన మణికంఠతో వివాహం జరిగిందని వివాహం అనంతరం కొంతకాలం భార్యాభర్తలు ఇద్దరూ బాగానే ఉండేవారని అనంతరం భర్త మణికంఠకు హైదరాబాదులోని ఐటీ సంస్థలో ఉద్యోగం రావడంతో అతను హైదరాబాద్ వెళ్లిపోగా, శ్వేత తమ అత్తమామలైన శాంతారావు, పుష్పవతిలతో పెదగంట్యాడ లో నివాసం ఉండేదని తెలిపారు. ఇదిలా ఉండగా అత్తమామలు ఆమెను తరచూ వేధించేవారని సమయం దొరికినప్పుడల్లా మనసునొప్పించే మాటలతో ఆమెను మానసికంగా వేధించే వారిని అంతేకాకుండా ఆడపడుచు భర్త సత్యనారాయణ ఆమెను లైంగికంగా వేధించేవాడని ఈ విషయం ఆమె భర్తకు తెలిపినప్పటికీ ఆయన కూడా సత్యనారాయణ కు అనుకూలంగా మాట్లాడేవాడిని ఈ సమస్యలన్నిటిని భరించలేక శ్వేత ఏప్రిల్ 25వ తేదీన భర్తతో గొడవపడి ఆమె ఫోన్ ను ఇంటి వద్దనే వదిలేసి బయటకు వెళ్లిపోయిందని శ్వేత కనపడకపోవడంతో తెలిసిన ప్రాంతాల్లో వెతికినంత అత్త మామలు ఆమె తల్లికి సమాచారం ఇవ్వడంతో రాత్రి 11 గంటల సమయంలో తల్లి ,అత్తమామలో న్యూ పోర్ట్ పోలీస్ స్టేషన్ లో ఫిర్యాదు చేశారని అతన తెలిపారు. విచారణ అనంతరం భర్త, అత్తమామలు, ఆడపడుచు భర్తలను అరెస్ట్ చేసి వారిపై వరకట్నం వేధింపులు ఆత్మహత్యకు ప్రేరేపించడం సెక్షన్ల క్రింద కేసు నమోదు చేశామని తెలిపారు. అంతేకాకుండా ఇదే కారణాలతో ఆమె గతంలో కూడా ఒకసారి ఆత్మహత్యయత్నానికి పాల్పడినట్టు విచారణలో తేలిందని ఆయన తెలిపారు. ఆమె ఇంటినుండి వెళ్ళిన 6 గంటల్లోనే వైఎంసిఏ బీచ్ వద్ద మృతదేహం లభించడం , శరీరం కేవలం లో దుస్తులు మాత్రమే ఉండటంతో తమ మొదట అనుమానాస్పద మృతి గా భావించామని పోస్ట్ మార్టం నివేదిక , ఆమె ఫోన్ కాల్స్ , సూసైడ్ నోట్ లని ఆధారంతో పాటు ఆమె తల్లి అందించిన సమాచారంతో కేసును చేదించమని ఆయన తెలిపారు. ఇలాంటి ఘటనలు జరగకుండా తగిన విధంగా అవగహన కార్యక్రమాలు నిర్వహిస్తామని తెలిపారు.

## జగన్ ఓ రాక్షసుడు

మొదటిపేజీ తరువాయి..

కాదు.. పోలీస్ స్టేషనులో జగన్ ఫొటో ఉండాలి. యర్రగొండపాలెంలో మనపైనే దాడి చేసి.. మనకు వ్యతిరేకంగా ప్రచారం చేయాలనుకున్నారు'' మండిపడ్డారు. జగన్ కోడి కత్తి డ్రామా ఆడారన్నారు. జగన్ కళ్లల్లో ఆనందం చూడడానికి కత్తితో పొడిచానని.. కోడికత్తి శీనునే చెప్పాడని తెలిపారు. కోడికత్తి శీనును ఐదేళ్లుగా జైల్లో మగ్గేలా చేస్తున్నారని.. ఏ మాత్రం అవకాశం ఉన్నా కోడికత్తి శీనును కూడా చంపేస్తారేమో అంటూ అనుమానం వ్యక్తం చేశారు. సలహాదారులుగా దళితులను ఎందుకు నియమించలేదు.. వారికి అర్హత లేదని జగన్ భావిస్తున్నారా అంటూ ప్రశ్నించారు. వైస్ ఛాన్సలర్లుగా దళితులు పనికి రారా అంటూ నిలదీశారు. ''యర్రగొండపాలెంలో నేనేమన్నాను...?. గతంలో వ్యవసాయం దండగ అన్నానని దుష్ప్రచారం చేసినట్టే.. ఇప్పుడు నేనేదో దళితులను విమర్శించినట్టు తప్పుడు ప్రచారం చేస్తున్నారు. లోకేష్ జగన్ను తిడితే.. ఎస్సీలను తిట్టినట్టుగా లేనిపోని ఆరోపణలు చేస్తున్నారు. ఈ విషయాన్ని ప్రజల్లోకి తీసుకెళ్లాలి. దళిత ద్రోహి జగన్ అనే విషయాన్ని బలంగా చెప్పాలి. మంత్రి సురేష్ బట్టలిప్పేసి.. రోడ్ మీదకు వచ్చి వీరంగం వేశారు. అసలు బట్టలిప్పాల్సిన అవసరమేంటి..?. నా మీద దాడి చేస్తే.. ఎన్ఎస్జీ కమాండోలతో కాల్పులు జరిగేలా ప్లాన్ చేశారు. ఇలాంటి పనులు చేసేవాడు ఓ మనిషా..? జగన్ సైకో'' అంటూ చంద్రబాబు నాయుడు తీవ్ర స్థాయిలో ధ్వజమెత్తారు. అంబేడ్కర్ పేరు తీసేసి.. జగన్ పేరు పెట్టుకున్నారు: టీడీపీ హయాంలో తీసుకొచ్చిన అంబేడ్కర్ విదేశీ విద్యా పథకానికి అంబేడ్కర్ పేరు తీసేసి.. జగన్ పేరు పెట్టుకున్నారని ఆ పార్టీ అధినేత చంద్రబాబు విమర్శించారు. తెలుగుదేశం పార్టీ పుట్టిన తర్వాతే ఎస్సీ, ఎస్టీలకు అన్ని రకాల పథకాలు, పదవులు దక్కాయని ఆ పార్టీ అధినేత చంద్రబాబు అన్నారు. ఎస్సీ కాలనీల్లో రహదారులు సహా అన్ని సౌకర్యాలు కల్పించామని, 100 యూనిట్ల వరకు ఉచిత విద్యుత్తు ఇచ్చామని చంద్రబాబు గుర్తు చేశారు. టీడీపీ హయాంలో మొత్తం 28 పథకాలు ఇస్తే వైసీపీ గెలిచాక కార్పొరేషన్‌లు పెట్టడం తప్ప ఒక్క పైసా కూడా ఖర్చు చేయలేదని విమర్శించారు. ఎస్సీ సబ్‌ప్లాన్ పెట్టడమే కాదు, అమలు చేసే పరిస్థితి ఉండాలని సూచించారు. 2001లో జస్టిస్ పున్నయ్య కమిషన్ వేశామన్నారు. అంబేడ్కర్ విదేశీ విద్యా పథకం తీసుకొచ్చామని తెలిపారు. ఇప్పుడు ఆ పథకానికి అంబేడ్కర్ పేరు తీసేసి జగన్ పేరు పెట్టుకున్నారని చంద్రబాబు విమర్శించారు.

## చంద్రబాబు చెప్పేవన్నీ అబద్ధాలే

### రాష్ట్ర సాంఘిక సంక్షేమ శాఖ మంత్రి మేరుగు నాగార్జున

విశాఖపట్నం ఏప్రిల్ 28(యదార్థవాది) ఫచంద్ర బాబు బతుకంతా అబద్ధాలేనని ఆంధ్రప్రదేశ్ రాష్ట్ర రాష్ట్ర సాంఘికసంక్షేమ శాఖ మంత్రి మేరుగు నాగార్జున అన్నారు . శుక్రవారం వై ఎస్ ఆర్ సి పి నగర కార్యాలయంలో ఏర్పాటు చేసిన మీడియా సమావేశంలో ఆయన మాట్లాడుతూ రాష్ట్రంలో చంద్రబాబు, లోకేశ్‌ల పర్యటనలకు ప్రజల నుంచి స్పందన రాక పోవడంతో పాపం ఆ తండ్రీ కొడుకుల ఆరాటం చూస్తున్నామని గతంలో ఎవరైతే దళితుల్ని కించపరిచి అవమానపరిచారో నేడు వారే దళితులంటే ఎనలేని ప్రేమ ఉందంటూ మాయమాటలు చెబుతూ మభ్యపెట్టాలని చూస్తున్నారని అన్నరు. ఆనాడు చంద్రబాబు మాట్లాడిన మాటలు రికార్డుల్లో ఇప్పటికీ భద్రంగా ఉన్నాయని , ఈరోజు మాత్రం తాను అలా అనలేదు. ఇలా అన్నానని నాలుక మడతేయడం ఎంతవరకు సబబు అని ఆయన ప్రశ్నించారు.14 ఏళ్లు ముఖ్యమంత్రిగా ఉండి ఫార్టీ ఇయర్స్ పొలిటికల్ ఇండస్ట్రీ అని చెప్పుకునే చంద్రబాబు బతుకంతా అబద్ధాలతోనే నడిచింది. అధికారంలో ఉన్నప్పుడు పెత్తందార్లకు వత్తాసు పలికి.. అధికారంలో లేనప్పుడు పేదల పేరుతో ఓట్లు దండుకోవాలని చూసే నయవంచకుడు ఈ చంద్రబాబు. స్కీముల పేరుతో ప్రతిదీ స్కాము చేసిన వ్యక్తి చంద్రబాబు. పేదల పేరుతో సంక్షేమ పథకాలు పెట్టి, వాటి ముసుగులో తన పార్టీ కార్యకర్తలకు ఇష్టానుసారంగా దోచి పెట్టిన వ్యక్తి, తద్వారా రాష్ట్ర ఖజానాను కొల్లగొట్టిన పెద్ద గజదొంగ ఈ చంద్రబాబు. ఇతను ఈ రాష్ట్ర రాజకీయాల్లో ఉండటం ఎంత దురదృష్టమో అందరూ ఆలోచించాలని ఆయన అన్నారు.



# కెసిఆర్ తెచ్చిన పథకాలన్ని అవినీతిమయం

**దళిత బంధు అవినీతిలో ఎమ్మెల్యేల పాత్ర ఉందని చెప్పిన కేసీఆర్ వారిపై చర్యలేవని ప్రశ్నించిన మానాల మోహన్ రెడ్డి**

**భీంగల్, ఏప్రిల్ 28 (యదార్థవాది)** బీభీమ్గల్ మండల కేంద్రంలో మండల కాంగ్రెస్ పార్టీ అధ్యక్షులు బోదిరే స్వామి ఇంటి వద్ద జిల్లా కాంగ్రెస్ కమిటీ అధ్యక్షులు మానాల మోహన్ రెడ్డి గారు పత్రిక సమావేశం నిర్వహించడం జరిగింది. ఈ సందర్భంగా మానాల మోహన్ రెడ్డి మాట్లాడుతూ కెసిఆర్ ప్రభుత్వంలో గత ఎనిమిది సంవత్సరాలుగా జరిగిన అవినీతి కేసీఆర్ మాటలలో బయటపడిందని, కెసిఆర్ తెచ్చిన ప్రతి పథకం అవినీతి కొరకే అని ప్రజలకు గమనిస్తున్నారని, సాగునీటి రంగంలో చెరువుల మరమ్మతులు గానీ, చెక్ డ్యాంల నిర్మాణాలు గానీ, రోడ్ల నిర్మాణాలు గానీ నేరుగా మంత్రులు,ఎమ్మెల్యేల అవినీతి కొరకు పెట్టినవని ,మిగతావి కళ్యాణ్ లక్ష్మి, షాదీ ముబారక్,సీఎం రిలీఫ్ ఫండ్, దళిత బంధువు అనేది కార్యకర్తల అవినీతి కొరకు అని,వీటన్నింటిలో నేరుగా ఎమ్మెల్యేలు అవినీతికి పాల్పడుతున్నారని గత సంవత్సర కాలంగా కాంగ్రెస్ పార్టీ హెచ్చరిస్తుందని, నిన్న జరిగిన టిఆర్ఎస్ పార్టీ సమావేశంలో కేసీఆర్ తన మంత్రులు ఎమ్మెల్యేలు అవినీతికి పాల్పడ్డారని చెప్పకనే చెప్పాడని, నిన్నటి వరకు మీరు ఎంత దోచుకున్న ఏమని లేదు కానీ రేపటి నుంచి దోచుకుంటే తాట తీస్తానని కేసీఆర్ చెప్పాడని ,అంటే ఈరోజు నుండి తప్పులు చేస్తే ఒప్పుకోనన్నాడా లేకుంటే నిన్నటి వరకు చాలామంది మంత్రులు ఎమ్మెల్యేలు తప్పుడు దారిన డబ్బులు సంపాదించుకున్నారు మీరు కూడా సంపాదించుకోండి అని చెప్తున్నారా అనే సందేహం ఉందని మానాల మోహన్ రెడ్డి కేసీఆర్ ను ప్రశ్నించారు.



తప్పు చేసిన వాడిని శిక్షిస్తేనే తప్పు చేయాలనే ఆలోచన ఉండదు కానీ నిన్నటి వరకు తప్పు చేసిన క్షమించడం అనేది కేసీఆర్ ద్వంద్వ నీతికి నిదర్శనమని ఈ ప్రాంత ప్రజలు గమనించాలని మానాల మోహన్ రెడ్డి అన్నారు.ఈ జిల్లాలో మంత్రి, ఎమ్మెల్యేలు టిఆర్ఎస్ కార్యకర్తలు దళిత బంధు పథకంలో కమిషన్ల పేరుతో ప్రతి ఒక్కరి దగ్గర దోచుకున్నారని, దళిత బంధులో అవినీతి ఎమ్మెల్యేల చిట్టా ఉందని చెప్పిన కేసీఆర్, వారిపై చర్యలు తీసుకోవాలని కాంగ్రెస్ పార్టీ డిమాండ్ చేస్తుందని, లేదంటే బిఆర్ఎస్ పార్టీ మంత్రులు అవినీతికి పాల్పడ్డారని కేసీఆర్ ఒప్పుకున్నట్టు అవుతుందని కాంగ్రెస్ పార్టీ ఆరోపిస్తుందని, దళిత బంధు, కల్యాణ లక్ష్మి, షాదీ ముబారక్, సీఎం రిలీఫ్ ఫండ్ అనేవి ఎమ్మెల్యేలకు ఎమ్మెల్యే అనుచరులకు పంట పండినట్టు అవినీతి చేస్తున్నారని, కాంగ్రెస్ ప్రభుత్వంలో ఆరోగ్యశ్రీ ద్వారా రెండు లక్షల రూపాయలతో నేరుగా వైద్యానికి ఆసుపత్రులకు అందించేదని ,కానీ కేసీఆర్ సీఎం రిలీఫ్ ఫండ్ తో ఆస్పత్రిలో డబ్బులు చెల్లించకుండా కార్యకర్తల ద్వారా సీఎం రిలీఫ్ ఫండ్ చెక్కులు ఇప్పిస్తూ కమిషన్లు తీసుకుంటున్నారని, దీని ద్వారా గ్రామాలలో ప్రజలు మంత్రులు, ఎమ్మెల్యేల ఇంటి ముందు వారి సంతకం కోసం ఎదురుచూపులు చూస్తున్నారని, కేవలం ఓట్ల కోసం ప్రజలకు నష్టం చేసే పథకాలు తీసుకువచ్చారని వెంటనే కేసీఆర్ నిన్నటి వరకు అవినీతి చేసిన మంత్రులు, ఎమ్మెల్యేల పైన చర్యలు తీసుకోవాలని మానాల మోహన్ రెడ్డి డిమాండ్ చేశారు. పంట నష్టాన్ని అంచనా వేసి నష్టపోయిన రైతులను ఆదుకోవాలి. అకాల వర్షాలతో నష్టపోయిన రైతులు భీంగల్ మండల కేంద్రంలో వారికి న్యాయం జరగాలని రోడ్డుపైకి వచ్చి ధర్నాలు చేస్తున్నారని, వెంటనే రాష్ట్ర ప్రభుత్వం పంట నష్టాన్ని అంచనా వేసి ఎక్కడ కూడా ఒక గుంట భూమిని కూడా వదలకుండా రైతులందరికీ నష్టపరిహారం అందించాలని ,పూర్తిగా నష్టపోయిన వారికి 50 వేల రూపాయలు నష్ట పరిహారం అందించాలని, పంట రుణాలు మాఫీ చేయాలని ,దీర్ఘకాలిక రుణాలను రీ షెడ్యూల్ చేయాలని ఆయన అన్నారు. రైతులకు కాంగ్రెస్ పార్టీ ఎల్లప్పుడూ అండగా ఉంటుందని రైతులకు న్యాయం జరగడానికి ఎక్కడ పోరాటం చేసిన కాంగ్రెస్ పార్టీ మద్దతు ఎల్లప్పుడూ ఉంటుందని మానాల మోహన్ రెడ్డి అన్నారు.ఈ కార్యక్రమంలో భీమ్గల్ టౌన్ కాంగ్రెస్ అధ్యక్షులు జే జే నరసయ్య, జిల్లా ప్రధాన కార్యదర్శి కుంట రమేష్,బాల్కొండ నియోజకవర్గ యూత్ కాంగ్రెస్ అధ్యక్షులు నాగేంద్ర, యూత్ మండల అధ్యక్షులు అవినాష్, మహేష్, చరణ్, విక్రమ్, రాజు, చిన్న రెడ్డి, సాయిబాబా, జేమ్స్, మల్లేష్, రాజన్న మరియు తదితరులు పాల్గొన్నారు.

## పంచాయతీ కార్యదర్శులను.. రెగ్యులరైజ్ చేయాలి

**ఖమ్మం, ఏప్రిల్ 28 (యదార్థవాది)** పంచాయతీ కాంట్రాక్ట్ ఉద్యోగులను వెంటనే క్రమబద్ధీకరించాలని డిమాండ్ చేస్తూ పంచాయతీ కార్యదర్శులు శుక్రవారం నిరసనకు దిగారు.శుక్రవారం కూసుమంచి మండల కేంద్రంలోని మండల ప్రజాపరిషత్ కార్యాలయం ముందు ధర్నా నిర్వహించారు.ఈ సందర్భంగా గ్రామపంచాయతీ కార్యదర్శులు మాట్లాడుతూ,నాలుగు సంవత్సరాలు గడిచినా జూనియర్ పంచాయతీ ఉద్యోగులను రెగ్యులర్ చేయడంలో రాష్ట్ర ప్రభుత్వం పూర్తిగా విఫలమైందన్నారు. అదే విధంగా రాష్ట్ర ప్రభుత్వ పథకాలను గ్రామీణ స్థాయిలో ప్రజల్లోకి తీసుకు వెళ్తున్న తమకు గత రెండు నెలలుగా జీతాలు రాక తీవ్ర ఇబ్బందులు ఎదుర్కొంటున్నామన్నారు. జూనియర్ పంచాయతీ కార్యదర్శులను వెంటనే రెగ్యూలర్ చేస్తూ జీవోను విడుదల చేయాలని,గడిచిన నాలుగు సంవత్సరాలు ప్రొబేషన్ కాలాన్ని సర్వీస్ కాలంగా గుర్తించాలన్నారు. అదే విధంగా ప్రస్తుతం పనిచేస్తున్న ఔట్సోర్సింగ్ కార్యదర్శులు అందరినీ జేపీఎస్లుగా ప్రమోట్ చేస్తూ పని చేసిన కాలాన్ని ప్రొబేషన్ పీరియడ్ లో భాగంగా పరిగణించి వారిని కూడా రెగ్యులర్ చేయాలని, అర్హులైన సీనియర్ పంచాయతీ కార్యదర్శులకు ప్రమోషన్లు కల్పించాలని డిమాండ్ చేశారు.మరణించిన జూనియర్ పంచాయతీ కార్యదర్శుల కుటుంబాలకు కారుణ్య నియామకాలు



చేపట్టాలన్నారు.317 జీవోతో నష్టపోయిన పంచాయతీ కార్యదర్శులకు న్యాయం చేయాలని పరస్పర బదిలీలు, స్పాస్ బదిలీలకు అవకాశం కల్పించాలన్నారు.ఇప్పటికైనా ప్రభుత్వం స్పందించి జూనియర్ పంచాయతీ ఉద్యోగులను రెగ్యులర్ చేయాలని డిమాండ్ చేశారు. లేనిపక్షంలో మరోసారి ప్రభుత్వానికి కనువిప్పు కలిగేలా సమ్మె బాటకు సిద్ధమవుతామని హెచ్చరించారు. అనంతరం స్థానిక ఎంపీపీ బానోత్ శ్రీనివాస్ నాయక్‌కి వారి డిమాండ్లతో కూడిన వినతి పత్రాన్ని అందజేశారు. ఈ కార్యక్రమంలో జేపీఎస్, ఓపీఎస్ తదితరులు పాల్గొన్నారు.

## దివ్యాంగుడికి చంద్రబాబు బహుమతి

**మూడు చక్రాల మోటార్ సైకిల్ అందించిన బాబు**

**జగ్గంపేట, ఏప్రిల్ 28 (యదార్థవాది) :** జగ్గంపేట నియోజకవర్గం జగ్గంపేట మండలం కాట్రావులపల్లి గ్రామానికి చెందిన గునిపల్లి లచ్చన్నకు గుంటూరు జిల్లా మంగళగిరిలోని కేంద్ర కార్యాలయంలో తెలుగుదేశం పార్టీ జాతీయ అధ్యక్షులు మాజీ ముఖ్యమంత్రి చంద్రబాబు నాయుడు లక్షా 20 వేలు విలువచేసే మూడు చక్రాల ఎలక్ట్రానిక్ మోటార్ సైకిల్ అందజేశారు. అనంతరం ఆ దివ్యాంగుడు లచ్చన్నతో సెల్ఫీ ఫోటో కూడా తీయించుకున్న చంద్రబాబు. వివరాల్లోకెళ్తే ఫిబ్రవరి 16వ తేదీన చంద్రబాబు నాయుడు జగ్గంపేట నియోజకవర్గంలో ఇదేం ఖర్మ మన రాష్ట్రానికి పాల్గొనడానికి విచ్చేసినప్పుడు కాట్రావులపల్లి గ్రామ టిడిపి అధ్యక్షులు ముసిరెడ్డి నాగేశ్వరరావు రాష్ట్ర టిడిపి ఉపాధ్యక్షులు జ్యోతుల నెహ్రూకు ఫోన్ చేసి మా గ్రామంలో ఒక దివ్యంగుడు నడవలేని దీనస్థితిలో ఉన్నాడు ఆయన చంద్రబాబునాయుడు వద్దకు తీసుకువచ్చి ఏదైనా మూడు చక్రాల సైకిల్ అడుగుదా మనుకుంటున్నానని తెలియజేశారు. వెంటనే స్పందించిన నెహ్రూ మరుసటి రోజు కాట్రావులపల్లి గ్రామం మీదుగా చంద్రబాబు పెద్దాపురం పర్యటనకు వెళ్తాను అక్కడకు తీసుకురా అని అన్నారు. చంద్రబాబు పెద్దాపురం పర్యటనకు వెళుతున్న సమయంలో కాట్రావులపల్లి సెంటర్లో



చంద్రబాబుకు జ్యోతుల నెహ్రూ, ముసిరెడ్డి నాగేశ్వరరావు దివ్యాంగుడు గునిపల్లి లచ్చన్న గురించి చంద్రబాబుకు తెలియజేయడంతో వెంటనే స్పందించి రెండు నెలలు సమయంలోనే బండి అందించడంతో దివ్యాంగుడు లచ్చన్న ఆనందానికి అవధులు లేవు.

## కాంగ్రెస్ అభ్యర్థికి మద్దతుగా ప్రచారం

**గొంటి కుమార్ చౌదరి యాదవ్**

**హైదరాబాద్, ఏప్రిల్ 28 (యదార్థవాది)** కర్ణాటక 2023 ఎన్నికల సందర్భంగా కాంగ్రెస్ పార్టీకి సంపూర్ణ మద్దతు ఇస్తూ బెంగుళూరు సౌత్ కెఆర్ పురం అసెంబ్లీ నియోజకవర్గం కాంగ్రెస్ ఎమ్మెల్యే అభ్యర్థి డికె మోహన్ బాబుతో కలసి ఎన్నికల ప్రచారంలో పాల్గొన్నట్లు సమైక్యాంధ్ర పరిరక్షణ సమితి జాతీయ అధ్యక్షుడు కుమార్ చౌదరి యాదవ్ శుక్రవారం ఒక ప్రకటనలో పేర్కొన్నారు. కర్ణాటకలో మొత్తం 224 అసెంబ్లీ నియోజక వర్గాల్లో కాంగ్రెస్ కి మద్దతు ఇస్తామని ప్రకటించారు. ఈ సందర్భంగా గొంటి కుమార్ చౌదరి యాదవ్ మాట్లాడుతూ ప్రజాస్వామ్యం, రాజ్యాంగ విలువల పరిరక్షణ కోసం కాంగ్రెస్ కు మద్దతు ఇస్తున్నామని తెలిపారు. ప్రస్తుతం కర్ణాటకలో అధికారంలో ఉన్న బిజెపి ప్రభుత్వం మత సామరస్యాన్ని చెడగొట్టేలా వ్యవహరిస్తోందని అన్నారు. ధరల పెరుగుదల,



నిరుద్యోగం, విద్య, వైద్య రంగాల్లో సౌకర్యాల లేమి వంటి సమస్యలను పట్టించుకోవడం లేదని ఆరోపించారు. అందుకే వచ్చే ఎన్నికల్లో బీజేపీని ఓడించడమే తమ కర్తవ్యం అని చెప్పారు.

# తిండి గింజలకూ కష్టం అవుతుంది

**చిల్పూర్ లో.. సీఎల్పీ నేత భట్టి రచ్చబండ**

**చిల్పూర్, ఏప్రిల్ 28 (యదార్థవాది)** పీపుల్స్ మార్చ్ పాదయాత్ర చేస్తున్న సీఎల్పీ నేత భట్టి విక్రమార్క చిల్పూర్ మండలం లింగంపల్లి గ్రామంలో ప్రజలతో రచ్చబండ కార్యక్రమంలో పాల్గొన్నారు.ఈ సందర్భంగా కల్లుగీత కార్మికులు మాటూరి కిరణ్, తీగల గిరి మాట్లాడుతూ బెల్టుషాపులు, చీప్ లిక్కర్ తెచ్చి తమ పొట్ట కొడ్తుంది ఈ ప్రభుత్వం. తమ బతుకులు అగమవుతున్నాయి.తినేందుకు తిండి కూడా సంపాదించ లేకపోతున్నాం. గీతం కార్మికులు మొత్తంగా చెట్లు ఎక్కడం బంద్ చేసే రోజులు వచ్చాయి.తాము చాలా కష్టాల్లో ఉన్నాము. తమకు ఇన్సూరెన్స్ కూడా కావాలని చెప్పారు. మట్టా అంజవ్వ మాట్లాడుతూ మా ఊరికి ఏమీ రావడం లేదు. ఎవరు వచ్చినా ఏమీ చేయడం లేదు. కూలీ చేసుకుని బతుకుతున్నాం మేము బతికినా ఒక్కటే చచ్చినా ఒక్కటే ఫించన్లు కూడా ఇవ్వడం లేదు కనీసం వంద రోజులు పని ఇయ్యడం లేదు చేసిన పనికి బ్యాంకులో డబ్బులు వెయ్యడం లేదు. మేమెట్లా బతకాలని ఆవేదనగా చెప్పింది.అనంతరం సీఎల్పీ నేత భట్టి విక్రమార్క మాట్లాడుతూ పాదయాత్ర చేస్తున్న తమకు ఈ గ్రామ ప్రజలు పెద్ద ఎత్తున వచ్చి సాదరంగా ఆహ్వానం పలికారు. ఈ ప్రేమాభిమానాలను ఎప్పటికీ గుర్తుంచుకుంటాము. తాను ఆదిలాబాద్ అడవుల్లో ఆదివాసీలను, గిరిజనులను, బొగ్గు బాయిల్లో పనిచేస్తున్న కార్మికులను,కాకతీయ



విద్యార్థులను, వరంగల్-హన్మకొండ ప్రజలతో మాట్లాడుతూ ఇక్కడకు వచ్చాను. దశాబ్దాల పోరాటాల తరువాత తెచ్చుకున్న తెలంగాణలో అందరికీ అన్నీ వస్తాయనుకున్నాం.కానీ ఎవ్వరికీ ఏమీ రావడం లేదని ప్రజలు ఆవేదనగా చెబుతున్నారు.తెచ్చుకున్న తెలంగాణలో నీళ్లు రావడం లేదు. నిధులు ప్రభుత్వ పెద్దలే దోచేస్తున్నారు. ఆత్మగౌరవం లేకుండా పోయింది. భూమిని పంచడం లేదు. నిరుపేదల జీవితాల్లో ఏ మాత్రం మార్పు రావడం లేదు. మిగులు బడ్జెట్ తో తెచ్చుకున్న రాష్ట్రం అప్పులపాలైందన్నారు. తెచ్చుకున్న తెలంగాణలోని రెండు నదుల్లో నీళు న్నాయి. సంపద ఉంది. అయినా మనకెందుకు ఏమీ రావడం లేదో ఒక్కసారి ప్రజలంతా ఆలోచన చేయాలన్నారు. ఉమ్మడి రాష్ట్రంలో ఆంధ్రావాళ్లు మనకు ఏమీరాకుండా అడ్డుకుంటున్నారని తెలంగాణ తెచ్చుకున్నామన్నారు. మన రాష్ట్రంలో మన పాలకులే మన ప్రజలకు ఏమీ రాకుండా ఇప్పుడు అడ్డుకుంటున్నారన్నారు.సంపద పంచబండడం లేదు.ప్రభుత్వ ఉద్యోగాలు రావడం లేదన్నారు. ప్రజల కోసం తెలంగాణ తెచ్చుకున్నాం కానీ.. పాలకుల కోసం.. మనందరి జీవితాల్లో మార్పు కోసం విద్యార్థులు అగ్నికి ఆహుతయ్యారన్నారు. బలిదానాలు చేశారు.. మనకు కావాల్సింది ప్రజా ప్రభుత్వం కానీ.. కుటుంబ దొరల ప్రభుత్వం కాదన్నారు. రాష్ట్ర సంపదను ప్రభుత్వ పెద్దలు పందికొక్కుల్లా మెక్కుతున్నారన్నారు. ఐకేపీ మహిళలకు వడ్డీ లేని రుణాలు పెద్ద ఎత్తున ఇస్తామన్నారు. గతంలో మాదిరిగానే ధాన్యాన్ని కల్లాల్లోనే కాటావేసి ఐకేపీ కేంద్రాల ద్వారా వెంటనే కొనుగోలు జరిపిస్తామన్నారు. జాబ్ కేలండర్ ఇవ్వడంతో పాటు ప్రశ్నాపత్రాలు లీకేజీ కాకుండా పరీక్షలు నిర్వహిస్తామన్నారు. నిరుద్యోగులు నిరుద్యోగ భృతి ఇవ్వడం జరుగుతుందన్నారు. కేజీ నుంచి పీజీ వరకూ ఉచిత నిర్బంధ ఇంగ్లీషు విద్యను అందిస్తామన్నారు. గోదావరి జలాలను పంటపొలాలకు మళ్లిస్తామన్నారు. రైతన్నల కాళ్లు కడుగుతామన్నారు. సామాజిక అభివృద్ధి సాధించి ఆత్మగౌరవంతో జీవించేలా తెలంగాణను నిర్మిస్తామన్నారు.

## ఎర్గట్ల లో మేడే పోస్టర్ ఆవిష్కరణ



**ఏర్గట్ల, ఏప్రిల్ 28 (యదార్థవాది) :** తెలంగాణ ప్రగతి శీల గ్రామపంచాయతీ వర్కర్స్ యూనియన్(IFTU) ఆధ్వర్యంలోని 138వ మేడే పోస్టర్ ఆవిష్కరించడం జరిగింది, (ప్రజాపంథా) జిల్లా నాయకులు కిషన్, మాట్లాడుతూ కార్మికులకు కనీస వేతనాల పెంపుదలపై సామాజిక భద్రతకై పని గంటల తగ్గింపుకై పోరాడాలని కార్మిక వర్గానికి పిలుపునిచ్చారు కేంద్ర రాష్ట్ర ప్రభుత్వాలు పెట్రోల్ డీజిల్ గ్యాస్ నిత్యవసర వస్తువుల ధరలు విపరీతంగా పెంచడం వల్ల కార్మిక వర్గానికి వారికి అందుతున్న వేతనాలతో కాలం గడపడం కష్టంగా మారిందన్నారు. 1886 మే చికాకు పోరాటం ఎనిమిది గంటల పని దినాన్ని సాధించారు కానీ నేడు పనిగంటలను 12 కు పెంచడం అంటే సిగ్గుచేటు అన్నారు పని గంటల పెంపు మరియు 44 కార్మిక చట్టాల రద్దును కేంద్ర ప్రభుత్వం నిలిపివేతకై పోరాడాలని అన్నారు మే ఒకటో తారీఖున ఎర్గట్ల మండల కేంద్రంలో 138వ మేడే ను జయప్రదం చేయాలని కార్మిక వర్గం పెద్ద ఎత్తున పాల్గొని జయప్రదం చేయాలని కోరారు ఈ కార్యక్రమంలోతెలంగాణ ప్రగతి శీల గ్రామపంచాయతీ వర్కర్స్ యూనియన్ (IFTU) మండలక మిటిసభ్యురాలు,రాజమణి,గ్రామపంచాయతీ కార్మికులు, సాయిలు, రాజారాం, మాలయ్య, గంగారాం,తదితరులు పాల్గొన్నారు.

## డిగ్రీ ఫైనల్ విద్యార్థులకు ఫేర్వెల్ పార్టీ



**మోర్తాడ్, ఏప్రిల్ 28 (యదార్థవాది)** నిజామాబాద్ జిల్లా బాల్కొండ నియోజకవర్గం మోర్తాడ్ మండలకేంద్రంలోని ప్రభుత్వ డిగ్రీ కళాశాలలో డిగ్రీ చివరి సంవత్సరం విద్యార్థులకు మొదటి,ద్వితీయ సంవత్సరం విద్యార్థులు ఇన్ని రోజులుగా కల్సి మెలిసి చదువుకుని విడిపోతున్న సందర్భంగా జ్ఞాపకర్థం ఫేర్వెల్ పార్టీ నిర్వహించడం జరిగింది.

## జగదంబ మరియు సంతు సేవాలాల్ అష్టమ వార్షికోత్సవం లో మానాల మోహన్ రెడ్డి



**భీంగల్, ఏప్రిల్ 28 (యదార్థవాది)** మండలం కారేపల్లి గ్రామంలో శ్రీశ్రీశ్రీ జగదాంబ దేవి మరియు సంత్ సేవాలాల్ అష్టమ వార్షికోత్సవ ఉత్సవాలలో పాల్గొన్న జిల్లా కాంగ్రెస్ కమిటీ అధ్యక్షులు మానాల మోహన్ రెడ్డి. అదేవిధంగా మండల కాంగ్రెస్ అధ్యక్షులు స్వామి, మండల ఎస్టీ సెల్ అధ్యక్షులు గోపాల్, జిల్లా కాంగ్రెస్ ప్రధాన కార్యదర్శి రమేష్, నియోజకవర్గ యూత్ కాంగ్రెస్ అధ్యక్షులు నాగేంద్ర, మహేష్, చరణ్ మరియు తదితరులు పాల్గొన్నారు.

## మోర్తాడ్ మండల కేంద్రంలో గంజాయి తాగుతూ పట్టుబడ్డ ఐదుగురు నిందితులు



**మోర్తాడ్, ఏప్రిల్ 28 (యదార్థవాది)** నిజామాబాద్ జిల్లా బాల్కొండ నియోజకవర్గం మోర్తాడ్ కేంద్రంలోని పోలీస్ స్టేషన్లో ఏసిపి ప్రభాకర్ ఆధ్వర్యంలో విలేకరుల సమావేశం నిర్వహించడం జరిగినది. ఏసిపి ప్రభాకర్ మాట్లాడుతూ మండల కేంద్రంలోని యానం కాలనీలో తుర్తి భూమన్న పాత ఇంట్లో గంజాయి తాగుతూ గురువారం రోజు ఉదయం సుమారు 11 గంటలకు ఐదుగురు నిందితులను పట్టు పడ్డారని వారిని అదుపులోకి తీసుకోవడం జరిగిందని అన్నారు వారి వివరాలు ఈ క్రింది విధంగా A1 గా గాడిదుల రాకేష్ సన్నాఫ్ కొమరయ్య వయస్సు26 సంవత్సరాలు 100 గ్రాముల గంజా పొడిని స్వాధీనం చేసుకోవడం జరిగినదని, A2గా దూది రవితేజ సన్నాఫ్ గణేష్ వయసు 27 సంవత్సరాలు కులము మాదిగ లేబర్ పని రాజారాం కాలనీ ఆర్మూర్ A3 మహమ్మద్ హుస్సేన్ సన్నాఫ్ మొహమ్మద్ హర్షత్ 21 సంవత్సరాలు వృత్తి చికెన్ సెంటర్ వడ్డాది గ్రామం తోపారం శివశంకర్ సన్నాఫ్ గంగ నరసయ్య ఆర్మూర్ రాజారాం నగర్ కాలనీ వైయస్ 27 సంవత్సరాలు వృత్తి గుండ్ల వీరిని గంజాయి తాగుతూ ఉండగా సిఐ శ్రీ వెంకటేశ్వర్లు ఆధ్వర్యంలో ఎస్సై చిట్టి క్రింది ముత్యం రాజు వారి టీం పట్టుకోవడం జరిగిందని వీరిని కోర్టు కు హాజరు పరిచి రిమాండ్కు పంపుతమని తెలిపారు యువత తల్లిదండ్రులు తమ పిల్లలు సకాలంలో ఇంటికి చేరుకుంటున్నార లేదా గమనించాలని చెడు అలవాట్లకు బానిస కాకుండా చూసుకోవాలని ఏసిపి ప్రభాకర్ కోరారు.

## కొనుగోలు కేంద్రాల్లో చివరి గింజ వరకు కొంటాం... రైతులు అధైర్యపడవద్దు



**ఎడపల్లి, ఏప్రిల్ 28 (యదార్థవాది)** ఎడపల్లి మండల కేంద్రంలో, మంగళ్ పాడ్ గ్రామంలో గత నాలుగు రోజులుగా కురుస్తున్న వర్షానికి రైతులు ఆరబెట్టిన వరి ధాన్యం కుప్పలు పూర్తిగా తడిసి మొలకెత్తాయి. అకాల వర్షాలు పడడంతో వరి కుప్పలపై టార్పాలిన్ షీట్లను కప్పాలని, వర్షాలు తగ్గగానే వరిధాన్యం కొనుగోలు కేంద్రాలు మొదలవుతాయని, రైతులు తప్పనిసరిగా కొనుగోలు కేంద్రానికి ధాన్యాన్నితరలించాలని ఎంపీపీ కే.శ్రీనివాస్, సొసైటీ చైర్మన్ పోల మల్కా రెడ్డి తెలిపారు. ఈ కార్యక్రమం లోఎంపీపీ, సొసైటీ చైర్మన్,ఎంపీటీసీ వెంకయ్య గారి రామ్ రెడ్డి, ఉప తాసిల్దార్ నారాయణ, తదితరులు ధాన్యాన్ని పరిశీలించి రైతులకు న్యాయం చేస్తామని హామీ ఇచ్చారు.



ఉప్పల్ ఎమ్మెల్యే బేతి సుభాష్ రెడ్డి శుక్రవారం ఉప్పల్ డివిజన్ కార్పొరేటర్ రజిత రెడ్డి జన్మదినం సందర్భంగా ఎమ్మెల్యే కార్పొరేటర్ ను శాలువాతో సత్కరించి జన్మదిన శుభాకాంక్షలు తెలిపారు.

–ఉప్పల్, ఏప్రిల్ 28 (యదార్థవాది)

## పంచాయతీ కార్యదర్శుల సమ్మె



**అడ్డగూడూరు, ఏప్రిల్ 28 (యదార్థవాది)** అడ్డగూడూరు మండల కేంద్రంలోని మండల ప్రజా పరిషత్ కార్యాలయం నందు శుక్రవారం జూనియర్ పంచాయతీ కార్యదర్శులు శాంతియుతంగా నిరవధిక సమ్మెను చేశారు.ఈ సందర్భంగా పంచాయతీ కార్యదర్శుల మండల అధ్యక్షుడు ఎండి.ఇస్మాయిల్ మాట్లాడుతూ తమ ఉద్యోగాలను రెగ్యులర్ చేయాలని ప్రభుత్వాన్ని కోరారు.నాలుగు సంవత్సరాల ప్రొహిబేషనరీ కాలాన్ని సర్వీస్ కాలంగా గుర్తించాలని ప్రభుత్వాన్ని ఆయన డిమాండ్ చేశారు.జీవో 317 వల్ల నష్టపోయిన పంచాయితీ కార్యదర్శులకు న్యాయం చేయాలన్నారు.మరణించిన పంచాయతీ కార్యదర్శుల కుటుంబాలలో కారుణ్య నియామకాలు చేపట్టాలని అన్నారు.ప్రభుత్వం వెంటనే తమ సమస్యలను పరిష్కరించాలని అన్నారు.లేకపోతే సమ్మెను ఉధృతం చేస్తామని తెలిపారు. ఈ కార్యక్రమంలో జిల్లా కమిటీ మెంబర్ కంచుగట్ల కృష్ణయ్య భాగ్యలక్ష్మి మండల ప్రధాన కార్యదర్శి మార్తా నరేష్ పంచాయతీ కార్యదర్శులు, చంద్రశేఖర్, శ్రీశైలం, నరేష్, వెంకటేష్ వెంకన్న,శైలజ గిరి,అనిత తరులు పాల్గొన్నారు.

## పేకాట శిబిరంపై పోలీసులు దాడి



**జగ్గంపేట, ఏప్రిల్ 28 (యదార్థవాది) :** నరేంద్రపట్నం గ్రామ శివారులో విద్యాసాగర్ తమ సిబ్బందితో కలిసి పేకాట శిబిరంపై దాడులు నిర్వహించారు. దాడుల్లో ఐదుగురు పేకాట రాయలను అదుపులోకి తీసుకుని, వారి వద్ద నుంచి 3 800 రూపాయల నగదు స్వాధీనం చేసుకున్నట్లు పోలీసులు తెలిపారు. ఈ దాడుల్లో పట్టుబడ్డ పేకాట రాయులను రేపు పెద్దాపురం కోర్టులో హాజరు పరుస్తామని తెలిపారు.

PRINTER, PUBLISHER, EDITOR AND OWNER, BINGI SATHAIAH YAADHARTHAVAADHI TELUGU DAILY, Printed at MEGHA Printers, H.No.11-52, Indira Nagar, Siddipet - 502 103. E-mail: yadaardhavadhieditor@gmail.com
TEL TEL No.: 02022 # 11-52, INDRA NAGAR, PRASHANTH NAGAR, SIDDIPET - 502 103. PUBLISHED FROM: HO # 1-3-183/40/46/29, GANDHI NAGAR, HYDERABAD - 500 080.